ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీలో నిరసన నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీస్ చర్యను నిరసిస్తూ ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడంతో పార్లమెంట్ ఉభయ సభలు ఈ ఉదయం వాయిదా పడ్డాయి.
2. పరీక్షలలో అవకతవకలు నివారించే సవరణ బిల్లుపై చేపట్టే చర్చలో నిర్మాణాత్మకంగా పాల్గొనాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.
3. దేశ అంతర్గత భద్రత బాధ్యతను కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.
4. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భముగా దేశం ఈ రోజు ఆయనకు ఘనంగా నివాళి అర్పిస్తోంది.

----------------------------------

**LS - RS ADJOURN**

నీట్ అంశంపై విద్యార్థుల నిరసన సమయంలో జరిగిన పోలీసుల అణచివేత ఆరోపణలపై విపక్షాల నిరసనల కారణంగా ఉభయసభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోకసభ సమావేశమైనప్పుడు, స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరుగుతున్న 23వ కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన భారత్ స్టార్ వెయిట్‌లిఫ్టర్లు మీరాబాయి చాను, చనంబామ్ రిషికాంత సింగ్, రాజా ముత్తుపాండి పారా-పవర్‌లిఫ్టర్ జండు కుమార్‌లకు లోకసభ స్పీకర్ ఓం బిర్లా అభినందనలు తెలిపారు. ఈ క్రీడలలో భారతీయ అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ఆయన అన్నారు. ఈ చారిత్రక విజయం సాధించినందుకు వారి కోచ్‌లకు, టీమ్ ఇండియాకు కూడా బిర్లా అభినందనలు తెలిపారు,

అలాగే వారి ఉజ్వల భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్పీకర్ ప్రశ్నోత్తరాలను చేపట్టడానికి ప్రయత్నించినప్పుడు, విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన పోలీసుల చర్యల ఆరోపణలపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఇతర అంశాలను లేదా విషయాలను తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాలు సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రతిపక్ష సభ్యులను ఆయన కోరారు. ప్రశ్నోత్తరాల సమయంలో అంతరాయం సృష్టించడం తగదని బిర్లా అన్నారు. గత కొన్ని రోజులుగా కొందరు సభ్యుల ప్రవర్తనను తాను గమనిస్తున్నానని, అది సభ గౌరవ మర్యాదలకు అనుగుణంగా లేదని స్పీకర్ తెలిపారు. సభ సంప్రదాయాలను, మర్యాదను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న ఆ సభ్యులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని బిర్లా హెచ్చరించారు.

**S/B – OM BIRLA**

రాజ్యసభలోనూ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఉదయం 11:00 గంటలకు సభ ప్రారంభమైనప్పుడు, కేంద్ర మంత్రులు సభలో పత్రాలను ప్రవేశపెట్టారు. రసాయనాలు మరియు ఎరువులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి చెందిన నివేదికను సభలో సమర్పించారు. ఆ తర్వాత, చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను తన అంశాన్ని లేవనెత్తడానికి అనుమతించారు. విద్యార్థులకు వ్యతిరేకంగా జరిగిన పోలీసు చర్యలపై రూల్ 267 కింద చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య సభ ముందు మధ్యాహ్నం 12 గంటల వరకు ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా పడింది.

**NSD**

----------------------------

**RIJIJU – APPEAL**

పరీక్షా సంస్కరణ బిల్లుపై జరిగే చర్చలో ఎంపీలందరూ పాల్గొనాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో, యువతర గొంతును ఆలకించిన తర్వాత మరియు విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర

మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాల నేపథ్యంలో, నేడు జరిగే చర్చలో ఎంపీలందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## S/B – KIRAN RIJIJU

పేపర్ లీక్ జరిగే ఏ సంఘటననైనా ఎదుర్కోవడానికి ఈ బిల్లులో కఠినమైన శిక్షాస్మృతి నిబంధనలు ఉన్నాయి. లోక్‌సభ జాబితా చేయబడిన అజెండా ప్రకారం, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అమలులోని లొసుగులను పూడ్చడానికి, ప్రత్యేకన్యాయ యంత్రాంగాలను ఏర్పాటు చేయడానికి మరియు క్రిమినల్ విచారణలను వేగవంతం చేయడానికి రూపొందించిన ఏడు కీలక సవరణలను ఈ బిల్లు ప్రవేశపెడుతోంది.. ప్రముఖ సాంకేతిక నిపుణుడు నందన్ నీలేకని నేతృత్వంలో పరీక్షల సంస్కరణలపై ఒక అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఈ టాస్క్‌ఫోర్స్ పరీక్షల సంస్కరణలపై దృష్టి సారిస్తుందని, దాని నివేదిక ఆధారంగా రాబోయే పరీక్షల విశ్వసనీయతను నిర్ధారించడానికి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**NSD**

-----------------------------

## SC-NEET

పరీక్షా పేపర్ లీక్‌ల అంశంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల అణచివేతను ఆరోపిస్తూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రేపు అంగీకరించింది. ప్రధానమంత్రి సూర్య కాంత్ జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం, నిరసన సమయంలో దాడికి గురైన కొందరి పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు దాఖలు చేసిన వేరే పిటిషన్‌ను కూడా ఇతర పిటిషన్‌లతో పాటు విచారించడానికి అంగీకరించింది. ఈ సందర్భంగా, శాంతియుత చట్టబద్ధమైన నిరసన తెలిపే హక్కు రాజ్యాంగబద్ధంగా రక్షించబడిందని ప్రధాన జస్టిస్ సూర్య కాంత్ ఈరోజు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు సహకరిస్త[illegible] తెలిపారు.

**NSD**

------------------------------

**SHAH – CRPF**

కేంద్ర రిజర్వ్ పోలీసు బలగం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా సీఆర్‌పీఎఫ్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టులో, సీఆర్‌పీఎఫ్ తన ఆవిర్భావం నుండి భారతదేశ అంతర్గత భద్రతను నిర్ధారించడానికి ప్రతి పోరాటంలో విజయం సాధిస్తూ అపారమైన గర్వకారణమైన మైలురాళ్లను నెలకొల్పిందని ఆయన అన్నారు. నక్సలిజాన్ని అణచివేయడం కావచ్చు లేదా దృఢమైన పరాక్రమంతో భారతదేశ శాంతి పురోగతిని రక్షించడం కావచ్చు, ఈ బలగం ఎల్లప్పుడూ దేశ అంచనాలకు తగ్గట్టుగా జీవించిందని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి కూడా ఆయన నివాళులర్పించారు.

**NSD**

------------------------------

**VP RAJNATH – CRPF**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ CRPF ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిబ్బంది అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అసాధారణ ధైర్యం, అచంచలమైన అంకితభావం అత్యున్నత స్థాయి వృత్తిపరమైన ప్రమా ాలతో దేశ ఐక్యత, సమగ్రత అంతర్గత భద్రతను పరిరక్షించడంలో సీఆర్పీఎఫ్ అమూల్యమైన సహకారం అందించిందని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా సీఆర్పీఎఫ్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

------------------------------

**ABDUL KALAM**

భారత మాజీ రాష్ట్రపతి, ప్రసిద్ధ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందిన భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి ఈరోజు జరుపుకుంటున్నారు. గొప్ప

ఉపాధ్యాయులలో ఒకరిగా డాక్టర్ కలాం ఎప్పటికీ స్మరించుకుంటారు. భారతదేశ రక్షణ మరియు అంతరిక్ష పరిశోధనా అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 15, 1931న తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించిన డాక్టర్ కలాం, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో ప్రత్యేకత సాధించారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనాన్ని అభివృద్ధి చేయడానికి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఆయన విశేష కృషి చేశారు. ఇది జులై 1980లో రోహిణి ఉపగ్రహాన్ని భూమికి దగ్గరి కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టి, భారతదేశాన్ని అంతరిక్ష క్లబ్‌లో ప్రత్యేక సభ్యుడిగా చేసింది. అగ్ని, పృథ్వి క్షిపణుల అభివృద్ధి మరియు కార్యకలాపాలకు, అలాగే బహుళ సంస్థల నెట్‌వర్కింగ్ ద్వారా క్లిష్టమైన సాంకేతిక పరిజ్ఞానాలలో స్వదేశీ సామర్థ్యాన్ని పెంపొందించడానికి కూడా మాజీ రాష్ట్రపతి బాధ్యత వహించారు. డాక్టర్ కలాం జులై 25, 2002న భారతదేశ 11వ రాష్ట్రపతి అయ్యారు.

**NSD**

**----------------------------**

**Assam**

అస్సాంలో వరద పరిస్థితి చాలా వరకు మెరుగుపడింది, చాలా ప్రభావిత ప్రాంతాలలో వరద నీరు తగ్గుముఖం పట్టింది. శివసాగర్, గోలాఘాట్, జోర్హాట్ చరైదేవ్ జిల్లాల్లో అత్యధికంగా ప్రభావితమైన ప్రాంతాలలో ఏర్పాటు చేసిన 109 సహాయక శిబిరాల్లో ప్రస్తుతం 37 వేల మందికి పైగా ఆశ్రయం పొందుతున్నారు. ఒక్క శివసాగర్ లోనే 66 సహాయక శిబిరాలు ఉండగా, వాటిలో 30 వేల మందికి పైగా బాధితులు తలదాచుకున్నారు. ఈ జిల్లాల్లోని వరద బాధితులకు సహాయక సామగ్రిని అందించడానికి ప్రభుత్వ యంత్రాంగం ఉద్యమ స్ఫూర్తితో పని చేస్తోంది. కాగా, చరైదేవ్ జిల్లాలోని సోనారిలో నిన్న సాయంత్రం మరో రెండు వరద సంబంధిత మరణాలు సంభవించడంతో, రాష్ట్రంలో మొత్తం వరద మరణాల సంఖ్య 68కి చేరింది.

**NSD**

**----------------------------**

**COMMONWEALTH GAMES**

గ్లాస్గోలో జరుగుతున్న 2026 కామన్వెల్త్ క్రీడల్లో భారత వెయిట్‌లిఫ్టింగ్ దిగ్గజం మీరాబాయి చాను దేశానికి తొలి స్వర్ణ పతకాన్ని అందించారు. చనంబమ్ రిషికాంత్ సింగ్ రాజా ముత్తుపాండి పతకాలు సాధించారు. బాక్సింగ్‌లో కూడా భారత్ పురోగతి సాధించింది.

**NSD**

**----------------------------**

**CRICKET - T20I**

క్రికెట్‌లో, హరారేలో నిన్న జరిగిన మూడో  చివరి టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆతిథ్య జింబాబ్వేపై భారత్ 35 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. జింబాబ్వేతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన అనంతరం ఐసీసీ పురుషుల టి20ఐ ర్యాంకింగ్స్‌లో భారత్ మళ్లీ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది.

**NSD**

**----------------------------**

**LS - RS ADJOURN:** Both the Houses of Parliament have been adjourned till 12:00 noon following opposition protest over alleged police action during students' protest over NEET issue. When the Lok Sabha assembled for the day at 11:00 AM, Lok Sabha Speaker Om Birla congratulated India’s star weightlifters Mirabai Chanu, Chanambam Rishikanta Singh, Raja Muthupandi and Para-powerlifter Jhandu Kumar on winning medals at the 23rd Commonwealth Games in Glasgow, Scotland. He said, Indian athletes have delivered an outstanding performance during the Games. Mr Birla also congratulated their coaches and Team India on this historic achievement, and conveyed best wishes for their bright future.

**(Byte - Om Birla)**

When the Speaker tried to take up the Question Hour, the opposition members raised the issue of alleged police action during students' protest. He said that during Question Hour, no other issues or matters will be taken up. He urged opposition members to cooperate in conducting the Question Hour smoothly. Mr Birla said, creating disruptions during Question Hour is not appropriate. The Speaker said, for the past few days, he has been

observing the conduct and behaviour of some Members, which is not in accordance with the dignity and decorum of the House. Mr Birla warned that he will be forced to take action against those Members who are attempting to undermine the traditions and decorum of the House.

**(Byte - Om Birla)**

In the Rajya Sabha the scene was no different. When the House assembled to begin its proceedings at 11:00 AM, Union Ministers laid papers on the table. The reports of the Department-related Parliamentary Standing Committee on Chemical and Fertiliser was tabled. Then, Chairman C P Radhakrishnan allowed leader of opposition Mallikarjun Kharge to raise his issue. He demanded discussion on alleged police action against students under rule 267. Amid the uproar by the opposition members, the House was adjourned till 12 noon.

**RIJIJU – APPEAL:** Parliamentary Affairs Minister Kiren Rijiju has appealed all Members of Parliament to participate in the discussion on the exam reform bill. In a social media post, Mr Rijiju said, after listening to the voice the young generation and the historic decisions taken by Prime Minister Narendra Modi for the future of students, he appeals all MPs to participate in the discussion today. ***The bill has strong penal provisions to deal with any case of paper leaks. According to the listed agenda of Lok Sabha, Union Minister Jitendra Singh will introduce the bill in the House. The Bill introduces seven key amendments designed to plug enforcement loopholes, establish dedicated judicial mechanisms, and accelerate criminal trials. It also seeks to significantly overhaul the 2024 framework by instituting strict time frame for both investigations and judicial proceedings. State Governments and Union Territory Administrations will be empowered to designate Courts of Session as Special Fast Track Courts dedicated exclusively to trying offences under the Act. According to the provisions of the bill, proceedings in Special Fast-Track Courts must be conducted on a day-to-day basis, with trials mandated to conclude within three months from the date the chargesheet is filed.***

**SC-NEET:** The Supreme Court today agreed to hear tomorrow a batch of pleas alleging excessive use of police force against students protesting over the issue of examination paper leaks. A bench comprising Chief Justice Surya Kant and Justices Joymalya Bagchi and V Mohana also agreed to take up a separate plea, filed by a few family members of those police personnel who were attacked during the protest, along with other listed petitions. Meanwhile, Chief Justice Surya Kant today observed that the right to peaceful and lawful protest is constitutionally protected. Solicitor General Tushar Mehta, appearing for the Centre, said he will assist the court.

**VP RAJNATH – CRPF:** Vice President C P Radhakrishnan today extended greetings to all personnel of the Central Reserve Police Force (CRPF) on their Raising Day. In a social media post, Mr Radhakrishnan said that with exemplary courage, unwavering dedication and the highest standards of professionalism, the CRPF has made an invaluable contribution to safeguarding the nation’s unity, integrity and internal security. Defence Minister Rajnath Singh also extended greetings to the CRPF personnel and their families on this occasion.

**SHAH – CRPF:** Union Home Minister Amit Shah has extended greetings to the Central Reserve Police Force (CRPF)personnel and their family members on their Raising Day. In a social media post Mr Shah said that since its foundation, the CRPF has set countless milestones of pride by winning every battle to ensure India's internal security. He added that whether it is stamping out Naxalism or shielding India's peace and progress with resolute valor, the force has always lived up to the nation's expectations. He also saluted the personnel who made the supreme sacrifice in the line of duty.

**ABDUL KALAM:**Today is the death anniversary of former president and renowned scientist Bharat Ratna Dr. A. P. J. Abdul Kalam popularly known

as the Missile Man of India. Dr Kalam is remembered as one of the greatest teachers ever. He played a pivotal role in India's defence and space research development. ***Born on 15th October 1931 at Rameswaram in Tamil Nadu, Dr. Kalam specialized in Aeronautical Engineering from Madras Institute of Technology. He made significant contribution as Project Director to develop India's first indigenous Satellite Launch Vehicle which successfully injected the Rohini satellite in the near earth orbit in July 1980 and made India an exclusive member of Space Club. The former President was also responsible for the development and operationalisation of AGNI and PRITHVI Missiles and for building indigenous capability in critical technologies through networking of multiple institutions. Dr. Kalam was one of the most distinguished scientists of the country with the unique honour of receiving honorary doctorates from 30 universities and institutions. He has been awarded the coveted civilian awards - Padma Bhushan, Padma Vibhushan and the highest civilian award Bharat Ratna. Dr. Kalam became the 11th President of India on 25th July 2002. Dr. Kalam's journey from a small-town boy to the President of India will always be inspiring and motivational, especially for the youth and this day serves as a reminder of his values, achievements, and lasting legacy.***

**COMMONWEALTH GAMES:** India's weightlifting queen Mirabai Chanu has won first Gold medal for the country at the 2026 Commonwealth Games in Glasgow. Chanambam Rishikanta Singh Raja Muthupandi claimed medals.

**CRICKET - T20I:** In Men's Cricket, India defeated Hosts Zimbabwe by 35 runs in the third and final T20 international to clean sweep the series three-nil in Harare yesterday. Meanwhile, India have reclaimed the No. 1 spot in the ICC Men's T20I rankings after clean sweeping the three-match series against Zimbabwe at Harare.